


# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




బుధవారం 19 ఆగష్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పాపన్న 376 సంవత్సరాలకు పూర్వం బహుజన రాజ్య స్థాపనకు కృషి చేశారని, ఆయన ఒక వ్యక్తి కాదు శక్తి అని 12వేల సైన్యం ను తయారు చేసి అనేక కోటల నిర్మించి సబండ వర్గాలను కలుపుకొని బహుజనులకు అధికారం ఉండాలి అని ఆనాడే చాటి చెప్పిన గొప్ప బహుజన చక్రవర్తి అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు అయినప్పటికీ బహుజనుల్లో ఐక్యమత్యం లేకపోవడం వలన ఆశయాలు నెరవేరడం లేదని తెలిపారు. పాపన్నని స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి, అధికారం, ఆత్మగౌరం దిశగా బహుజన రాజ్యాధికార స్థాపనే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బహుజనులు సంఘటితమై అందరిలో చైతన్యం వచ్చినప్పుడే బహుజన రాజ్య స్థాపనకు నాంది పలుకుతుందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనం తెలియాలంటే ఆయన జీవిత చరిత్రను, గొప్ప పోరాటస్ఫూర్తిని గ్రామీణ స్థాయి నుంచి దేశ



స్థాయి వరకు తెలిపి, పాఠ్యాంశాల్లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దేశ జనాభాలో బీసీలు 56% ఉన్నప్పటికీ కనీసం 10% కూడా విద్యా, ఉద్యోగ రంగాల్లో చట్ట సభల్లో రిజర్వేషన్ లు అమలు కావడం లేదని పేర్కొన్నారు. దేశ సంపదను 10 కుటుంబాలే శాసిస్తున్నాయని వాపోయారు.బహుజన కులాల అభివృద్ధి కి, వారిలో చైతన్యం నింపేందుకు గౌడ సంక్షేమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కోపరేటివ్ చిట్టి ప్రధాన కార్యదర్శి పబ్బతి వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తండ అంజయ్య గౌడ్, అల్లాడి సత్య నారాయణ గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, గోపగాని సుధాకర్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, బింగి లక్ష్మయ్య గౌడ్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు లింగాల రవి గౌడ్, సురభి శ్రీధర్ గౌడ్, డివిజన్ గౌరవాధ్యక్షుడు చాగోని వెంకయ్య గౌడ్, మాజీ ఎంఈఓ తండు వెంకట నారాయణ గౌడ్, జయ స్కూల్ లక్ష్మయ్య గౌడ్, సూర్య గౌడ్, మండవ సైదులు, వెంకటేశ్వర్లు, గౌడ్ అప్పాల సైదులు గౌడ్, గుండగాని రమేష్ గౌడ్, గిలకత్తుల సైదులు గౌడ్, వేణు, సోమ గాని రమేష్ గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్, మద్దెల చంద్రమౌళి గౌడ్, వనం యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారముల కొరకు దరఖాస్తుల స్వీకరణ

భానుపురి /సూర్యాపేట టౌన్

పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు, నోట్ పుస్తకములు పంపిణీ చేస్తున్నందున దరఖాస్తు చేసుకోవాలని పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 ఆదివారం ఉదయం10 గంటలకు పద్మశాలి భవన్ లో 2025 -26 విద్యా సంవత్సరంలో 10 తరగతి, ఇంటర్ రెండవ సంవత్సరములో మెరిట్ మార్కులు సాధించిన 20 మంది విద్యార్థులకు 1500 రూపాయల చొప్పున ప్రతిభా పురస్కారము, 6 వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న వారికి నోటు పుస్తకాలు, పెన్నులు, క్లాత్ బ్యాగులు పద్మశాలి ప్రముఖుల చేత అందజేయబడునని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను పద్మశాలి భవన్ లో లేదా సెల్: 7893661102 లకు సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు విస్తృత తనిఖీలు

-యాంటీ నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో తనిఖీలు

భానుపురి/సూర్యాపేట టౌన్

డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల నిరోధించడం లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో యాంటి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది రాజీవ్ నగర్, మెయిన్ రోడ్, బస్టాండ్ ప్రాంతాల్లో ఉన్న టీ దుకాణాలు, పాన్ షాప్స్, విద్యాసంస్థలు, నందు విస్తృత తనిఖీలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహించారు. గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశామన్నారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్ నార్కోటిక్ డాగ్ రోలెక్స్



తనిఖీల్లో పాల్గొని పాన్ డబ్బాలు, టి దుకాణాలు, అనుమానిత వస్తువులు, తనిఖీలు చేశారు.

## సూర్యాపేట జిల్లా పోలీసు శాఖకు అందుబాటులోకి మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సాంకేతిక పరిజ్ఞానంతో కేసుల దర్యాప్తును మరింత వేగవంతం చేసేందుకు సూర్యాపేట జిల్లా పోలీసు శాఖకు మరో అత్యాధునిక సాంకేతిక వాహనం (మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్) అందుబాటులోకి వచ్చింది. రాష్ట్ర పోలీసు శాఖ కేటాయించిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్‌ను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేర పరిశోధనలో ఫోరెన్సిక్ ఆధారం అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఈ మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ద్వారా సంఘటనా స్థలం నుండే నేరుగా ఫోరెన్సిక్ ఆధారాలను వేగంగా సేకరించవచ్చని తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసుల దర్యాప్తును వేగవంతం



చేయడం ద్వారా నిందితులను త్వరగా గుర్తించవచ్చని, వారు చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడేలా చేయవచ్చని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల రద్దు పై బిఆర్ఎస్ పార్టీ ధర్నా



భానుపురి/సూర్యాపేట టౌన్

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని రద్దు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ ఈరోజు మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టినారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాలతో వందలాదిగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి నిర్లక్ష్య పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ,మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం నాయకులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు,గండూరి కృపాకర్, బత్తులరమేష్, రెన్ బాబు, తాహెర్ పాషా, విర్జాలవేణు కట్ల మురళి, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్,మీనయ్య, మహిళా నాయకురాలు కల్లెపెల్లి పరమేశ్వరి, సారగండ్ల కరుణశ్రీ, సాల్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

భానుపురి/సూర్యాపేట రూరల్

సోమవారం రాత్రి చివ్వెంల మండల పరిధి బిబిగూడెం గ్రామం (సూర్యాపేట మున్సిపాలిటి 3వ వార్డు) లో ప్రజా భద్రత కోసం ఏర్పాటుచేసిన కమ్యూనిటీ సీసీ కెమెరాలను ధ్వంసం చేస్తున్నారు అని డయల్ 112 ద్వారా వచ్చిన సమాచారంపై చివ్వెంల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనపై విచారణ జరిపాం అని సూర్యాపేట రూరల్ సిఐ అన్నారు. ధ్వంసానికి పాల్పడిన వక్తులు స్థానిక కౌన్సిలర్ పడిదల సైదులు, అతని సహచరులుగా గుర్తించడం జరిగినది అన్నారు. ఈ సమయంలో కౌన్సిలర్, అతని వెంట ఉన్న వ్యక్తులు ఆటంకం కలిగించారు. దీనిపై చివ్వెంల పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేశామని అన్నారు. సంఘటనకు పాల్పడ్డ 3వ వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు అతనిని సహచరులు పడిదల దుర్గాప్రసాద్, పడిదల కిరణ్, మత్స రాంబాబు, గోల్కొండ మురళి, పడిదల సతీష్ మొత్తం ఆరుగురు నిందితులను




అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది అన్నారు. ప్రజా భద్రతకోసం ఏర్పాటు చేసిన రక్షణ పరమైన వ్యవస్థను, సామాగ్రిని ధ్వంసం చేసినా, నష్టం కలిగించిన అలాంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ప్రజా భద్రతలో అనుక్షణం విధులు నిర్వర్తిస్తూ రక్షణగా ఉంటున్న పోలీసు వారిపట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు విధులకు ఆటంకం కలిగించిన జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం నందు చివ్వెంల ఎస్సై మహేష్, ఎస్ఐ 2 వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి 367వ వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్



భరతమాత ముద్దు బిడ్డ బహుజన విప్లవ వీరుడు, తొలి దళిత బహుజన తెలుగు చక్రవర్తి,యావత్ భారత దేశ దిక్సూచి సర్ధార్ సర్వాయి పాపన్న మహారాజ్ గారి 367 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని కోర్ట్ చౌరస్తా,కల్నల్ సంతోష్ బాబు విగ్రహం ఎదురుగ ఈరోజు మంగళవారం ఉదయం జయంతి వేడుకలు నిర్వహించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమస్త భారత ప్రజాణికం అందరు హాజరై ఆ మహనీయుని జయంతి వేడుకలు దిగ్విజయం చేసుకోవాలని యావత్ భారత జాతి మేలు కోరిన ప్రతి నాయకున్ని స్మరించుకొనే సంస్కృతికి మారు పేరైనా మన సూర్యాపేట ప్రజానీకం మరో వేదికకు నాంది పలకాలని, అందరం ఐక్యం అయి పోరాడాలన్నారు. తెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణను కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వారిలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు చల్లమల్ల నరసింహ, ప్రముఖ న్యాయవాదులు తల్లమల్ల హస్సన్, కుంట్ల ధర్మర్జన, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం చింతలపాటి చిన్న శ్రీరాములు శని గాని రాంబాబు గౌడ్,గిలకత్తుల నాగమణి, దాసరి దేవయ్య, బోల్లెదు వినయ్,గాజుల నరసయ్య, గుణగంటి వంశీ, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ముస్లిం మైనారిటీ, పట్టభద్రులు, న్యాయ వాదులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌బీటీఈటీ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్




పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టకుండా, ప్రస్తుతం అమలులో ఉన్న ఎస్‌బీటీఈటీ విధానాన్ని కొనసాగించాలని, కొత్తగా ప్రవేశపెట్టిన శక్తి పథకం ద్వారా వారి ఉన్నత విద్యకు అడ్డంకులు సృష్టించవద్దని, జీవో 97 ను రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ కళాశాల నుండి కల్నల్ సంతోష్ చౌరస్తా నుండి ఎస్.వి కాలేజ్ దగ్గర శక్తి పథకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ డిప్లొమా పూర్తిచేసిన అనంతరం బీటెక్‌లో చేరేందుకు విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా ప్రవేశ పరీక్షలు, లాటరల్ ఎంట్రీ ద్వారా ఉన్నత విద్యలో చేరే అవకాశం ఉందన్నారు. శక్తి పథకం అమలుతో ఈ అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాల పాటు డిప్లొమా చదివేందుకు విద్యార్థులు కష్టపడటంతో పాటు, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా భారాన్ని భరిస్తున్నారని తెలిపారు. డిప్లొమా అనంతరం ఉన్నత విద్యను అభ్యసించి ఇంజినీరింగ్ రంగంలో రాణించాలనే విద్యార్థుల ఆశయాలకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించవద్దని కోరారు.డిప్లొమా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం కల్పించాలని, వారి భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీటీఈటీ ని ప్రక్షాళన చేసి, దీనినే కొనసాగించాలని, శక్తి పథకంపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. స్కిల్ పేరుతో సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.జీవో 97 ను రద్దు చేసి,విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిషిత, సాహితీ, హాసిని,రక్షణ,నవీన, గాయత్రి, సుహాని,సిరివెన్నెల మనీషా,రుచిత, బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాల ను ఉధృతం చేద్దాం

భానుపురి/సూర్యాపేట టౌన్




సమరశీల పోరాటాలను ఉధృతం చేద్దామనిమార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) యంసిపిఐ(యు) రాష్ట్ర కార్య దర్శి గాదగోని రవి తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాం భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ ుతూ కమ్యూనిస్టుల కాలం చెల్లిందని విషం చిమ్ముతూ తమ దోపిడీని యదేచ్ఛగా కొన సాగించేందుకు వెంప ర్లాడటం జరుగుతున్నది అని కానీ నేడు రాజకీయ పరిస్థితులు గమనిస్తే ప్రజలకు న్యాయం జరుగా లంటే కమ్యూనిస్టు లే ప్రత్యామ్నాయం తప్ప మరో ప్రత్యా మ్నాయం లేదు అని చరిత్ర ఋజువులు చూపు తున్నాయి అని తెలిపారు. ఈ పరిణామాల్లో వివిధ కారణాలతో విడి పోయి ఉన్న వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు, సామాజిక శక్తులు ఐక్య ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తే ప్రజలు ఆదరి స్తారని ఇందుకు కమ్యూనిస్టు పార్టీలు అన్ని చొరవ తీసుకుని బూర్జువా భూస్వామ్య దోపిడీ కార్పోరేట్ మతతత్వ, నియం తృత్వ శక్తులకు వ్యతిరేకంగా నికరమైన ఏజెండాతో నిల బడాలని దీనికి యంసిపిఐ(యు) చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది అని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వరకుప్పల వెంకన్న మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని ఆగష్టు 31 వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేసి మెమొరాండం రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఇవ్వాలని పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యస్ కే నజీర్ మాట్లాడుతూ ఈ మధ్య పార్టీ నిర్మాణం లో లేకుండా ఉన్న కామ్రేడ్సుతో సమన్వయం చేస్తూ సూర్యాపేట జిల్లా లో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని అందుకు అంతా కలిసి పని చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఈదురి వీర పాపయ్య, చందుపట్ల పవన్ కళ్యాణ్ ,నలుగురి రమేష్, లింగంపల్లి పంచాయతీ రాజ్, శ్రీరామోజు ఉమేష్, వేముల పెద్ద నరసయ్య, మీసాల సైదులు, నూక పొంగు వైభవ్, నసీరుద్దీన్ బాబా ,బొల్లె ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా తంగేళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్ ఎన్నిక

భానుపురి/సూర్యాపేట టౌన్





పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తీగల నరేష్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రాత్రి సూర్యాపేటలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో 23 మండలా ల కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ తీర్మా నం తో వీరిద్దరూ ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి కట్ట శేఖర్ రావు ప్రకటించి పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి , రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి, సుంక రి బిక్షం గౌడ్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి, తదితర రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఇట్టి సమావేశానికి హాజరై వీరి ఏకగ్రీవ ఎన్నికల పట్ల హర్షం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాబో యే కాలంలో జిల్లాలోని ఉపాధ్యాయులకు మరింత సేవ చేసి, జిల్లాలో పిఆర్టియు సంఘాన్ని అగ్ర భాగం లో కొనసాగిం చేందుకు కృషి చేయాలని ఆకాం క్షించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన జితేందర్ రెడ్డి, తీగల నరేష్ లు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో మరో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కౌన్సిల్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమపై బాధ్యత మరింత పెరిగిందని, మరింత ఉత్సాహంతో ఉపాధ్యాయులకు సేవ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలాల వారీగా బాధ్యులు వీరిని శాలువా, బొకేలతో సత్కరించారు.

# శక్తి నుంచి పాలిటెక్నిక్ విద్యను తొలగించాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

శక్తి (స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్) నుంచి పాలిటెక్నిక్ విద్యను తొలగించి, ఎస్బీటెట్ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ ఉమెన్ కళాశాల నుంచి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ.. శక్తి (స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్)లో పాలిటెక్నిక్ విద్యను ఏకపక్షంగా విలీనం చేయడాన్ని పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. పాలిటెక్నిక్ విద్యను ఎస్బీటెట్ పరిధిలోనే కొనసాగిస్తూ, ఉన్నత విద్యా మండలి పర్యవేక్షణలో ఉంచాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే పునరాలోచించాలని, పాలిటెక్నిక్ విద్యను ఎస్బీటెట్, ఉన్నత విద్యా మండలి పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రిషిత, నవీనా, శ్రీవాణి, హాసిని, గాయత్రి, హరి, అమృతవర్షిణి, హాసిని తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా చేపట్టే భవన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడంతో పాటు, రహదారులను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు, మెట్లను మున్సిపల్ అధికారులు తొలగించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 19వ వార్డు మూసీ కాలువ ప్రక్కన న్యూ మార్కెట్ రోడ్డు ప్రాంతంలో రామినేని రాజేందర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి పేరుతో ఎస్ం3 నిర్మాణానికి అను మతి తీసుకుని అదనంగా ఎస్ం4 (ఒక ఫ్లోర్) నిర్మాణం చేపట్టడంతో ఆ అదనపు అంతస్తును మున్సి పల్ అధికారులు డిస్మెంటల్ చేశారు. అదేవిధంగా 31వ వార్డులోని సి.ఎం.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో జీ. శంకర్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన ర్యాంపును తొలగించారు. 33వ వార్డు 60 అడుగుల రోడ్డులో గూడూరి రవి రోడ్డును ఆక్రమించి నిర్మించిన మెట్లను సైతంమున్సిపల్ సిబ్బందితొలగించారు. రహదారుల పై ఆక్రమణలకు తావులేకుండా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.హెచ్. హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా లేదా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా అనుమతికి మించి అదనపు అంతస్తులు నిర్మించడం, రోడ్లను ఆక్రమించి ర్యాంపులు, మెట్లు ఏర్పాటు చేయ డం వంటి చర్యల ను సహించబోమన్నారు. రోడ్లపై ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ఆక్రమణలు చేపడితే వాటిని తొలగించడంతో పాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్య్ర కమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్య, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు బేతం అఖిల్ రెడ్డి, బంగారు శివాజీ, పోలీస్ సిబ్బంది, చైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య నాయకులు



భానుపురి /వనపర్తి

రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో పసుపర్తి మల్లికార్జున్ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి అయోధ్య ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఫౌండర్ బెలిదేహరినాథ్ గుప్తా ఎల్వి సేవా సంస్థ అధ్యక్షులు ఎల్వి కుమార్, నూకల సత్యనారాయణ, మల్యాల రాజ్ కుమార్, జ్యోతి బాబు, రాముని సతీష్ తదితరులు ఉన్నారు.

### శ్రీరామ్ నగర్ శ్రీ విజయాంజనేయ స్వామి ఆలయ

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

భానుపురి/సూర్యాపేట కల్చరల్



శ్రీరామ్ నగర్ లోని శ్రీ విజయాంజనేయ స్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మరింగంటి వరదాచార్యులు వేద మంత్రాల మధ్య నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు గా వెన్న శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా రాంధేని ఆదినారాయణ కోశాధికారి పబ్బు మాధవి ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్య వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ జహీర్, కుంభం రాజేందర్, నాగుల వాసు, కొండపల్లి వెంకటరెడ్డి, కొప్పుల కరుణాకర్ రెడ్డి, ఎంజీ వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ఉపేందర్, బొక్క గంగా రెడ్డి, బయ్యా మల్లిఖార్జున్, తుంగతుర్తి భిక్షమాచారితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సంధ్యాల వినోద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అధ్యక్షులు వెన్న శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటపటిమను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరాయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలవేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేస్తూ వారికి న్యాయం చేసేందుకు కృషి చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని ప్రస్తుతం ప్రతి ఒక్కరూ సమస్యలపై దృష్టి పెట్టి సమాజంలో వెలుగు నింపాలని, ప్రజలలో ప్రేరణ తీసుకోచ్చి సమాజంలో మార్పులు తీసుకురావాలని , అందుకు చదువు ఒకటే పరిష్కారం అని అన్నారు.చదువు ద్వారానే



సమాజంలో మార్పు వస్తుందని, కొత్త తరానికి ఒక బలమైన జీవితాన్ని ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు. వివిధ అభివృద్ధి పనులు, శాఖల వారి పనులు, విద్య ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, సర్దార్ సర్వాయి పాపన్న చేసిన మంచి పనులను స్పూర్తిగా తీసుకుని పిల్లలకు చెప్పి వారిలో స్పూర్తి నింపాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి లత, టిఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్,, బీసీ సంఘం నాయకులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంఘాల జేఏసీ కన్వీనర్‌గా సముద్రాల రాంబాబు

భానుపురి /సూర్యాపేట టౌన్



.సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించేందుకు కొనసాగుతున్న రైల్వే సాధన ఉద్యమంలో భాగంగా, రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్ ఆధ్వర్యంలో సామాజిక సంఘాల జేఏసీని ఏర్పాటు చేశారు. ఈ జేఏసీ కన్వీనర్‌గా సముద్రాల రాంబాబు గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు సముద్రాల రాంబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సామాజిక వర్గాలను సమన్వయం చేస్తూ, సూర్యాపేట రైల్వే సాధన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆయనకు అప్పగించిన బాధ్యత ప్రతిష్ఠాత్మకమైనదని వారు పేర్కొన్నారు.సూర్యాపేటకు రైల్వే సాధించాలనే ప్రధాన లక్ష్యంతో జిల్లాలోని అన్ని సామాజిక సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సమన్వయంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. దేగల జనార్ధన్ నాయకత్వంలో కొనసాగుతున్న రైల్వే సాధన ఉద్యమానికి సామాజిక సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. రైల్వే సాధించే వరకు ఐక్యంగా, సమష్టిగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఐక్యంగా ముందుకు సాగుదాం.. సూర్యాపేటకు రైల్వే సాధిద్దాం" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సామాజిక సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# నల్లగొండ ను సూపర్ స్మార్ట్ సిటీగా నిర్మిస్తం





**-రూ.300 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్ ల నిర్మాణం**

**-రూ. 150 కోట్లతో రోప్ వే ల నిర్మాణం**

**-డిసెంబర్ నాటికి 24 గంటల వాటర్ సరఫరా లక్ష్యం**

**-రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

భానుపురి / నల్గొండ:

రాష్టంలోనే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సమస్యలు లేని పట్టణంగా మోడల్ 'సూపర్ స్మార్ట్ సిటీ' గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పానగల్ నుంచి భాస్కర్ థియేటర్ వరకు రూ. 14.45 కోట్లతో నిర్మించనున్న వన్ టైం ఇంప్రూవ్ మెంట్ కింద రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

**నల్గొండ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్**

పానగల్ నుంచి భాస్కర్ థియేటర్ వరకు రూ. 14.45 రోడ్డు, ఫ్లైఓవర్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. పట్టణంలో రూ. 125 కోట్లతో 12 తాగునీటి ట్యాంకులను నిర్మించి ఈ ఏడాది డిసెంబర్ నాటికి 24 గంటల నీటి సరఫరా చేస్తామన్నారు. ఇప్పటికే ఒక ట్యాంకు పూర్తయిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి తాగునీటి నిమిత్తం ప్రత్యేకంగా రూ.300 కోట్లు తీసుకువచ్చినట్లు చెప్పారు.

**రూ. 320 కోట్లతో పర్యాటక రంగ అభివృద్ధి**

గుట్టల రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్లు కేటాయించి, ఎక్కడా లేని విధంగా రోప్ వేలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఛాయా సోమేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ. 150 కోట్లతో పార్కు అభివృద్ధి ప్రతిపాదనలు పంపామని, చర్లపల్లి చెరువు అభివృద్ధికి రూ. 20 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన అస్పత్రిని ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో మోడల్ సంస్థలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఉన్నారు.